క్లుప్తంగా

నేడు పలు అభివృద్ధి పనుల ప్రారంభం

ఐ.పోలవరం: మండలంలో బుధవారం పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ ప్రారంభించనున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకట పతిరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు ఎదుర్లంకలో అగ్నికుల క్షత్రియ కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవం, 9.30 గంటలకు గోదావరి ఏటిగట్టు రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన, 10.30 గంటలకు విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం, 11.30 గంటలకు రామాలయంపేటలో బీసీ కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవం చేస్తారన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు టి.కొత్తపల్లిలో రూ.7 కోట్లతో నిర్మించిన సీహెచ్‌సీ సామాజిక ఆరోగ్య కేంద్రం భవనాల ప్రారంభోత్సవం, 2.30 గంటలకు జగనన్న కాలనీలో వాటర్ ట్యాంకు శంకుస్థాపన, 3 గంటలకు రెడ్డివారి పేటలో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన, 3.30 గంటలకు జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు.

యానాం మాస్టర్‌ప్లాన్‌పై సమావేశం



సమావేశంలో పాల్గొన్న టౌన్ ప్లానింగ్ అధికారులు, ఆర్ఏఓ మునిస్వామి

యానాం: పట్టణానికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను పుదుచ్చేరి ప్రభుత్వం తయారుచేస్తున్న నేపథ్యంలో మంగళవారం టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో ఆర్ఏఓ మునిస్వామి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ఇప్పటికే విడుదల చేయడంతో పాటు ప్రజాభిప్రాయ సేకరణ తదితర అంశాలను చర్చించారు. దానికి అనుగుణంగా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌లో చేపట్టాల్సిన మార్పుల గురించి సమీక్షించారు. కార్యక్రమంలో పుదుచ్చేరి నుంచి వచ్చిన ప్రధాన టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ కందర్ సెల్వన్, సీనియర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ విద్యా నెహ్రూ, జూనియర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎ.ఇలంగో తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులతో అవగాహన సదస్సు



మహిళా ఉద్యోగుల అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీడీఓ కృష్ణమోహన్

అల్లవరం: జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్లవరం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల మహిళా ఉద్యోగులతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కృష్ణమోహన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో సాధికారిత సాధించాలని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేత్ర దానం



గుత్తుల వెంకటేశ్వరరావు(ఫైల్)

తాళ్లరేవు: మండలంలోని గుత్తులవారిపాలేనికి చెందిన గుత్తుల వెంకటేశ్వరరావు(80) మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయన కుమారులు గుత్తుల సత్యనారాయణ, గుత్తుల మల్లేశ్వరరావులను సామాజిక కార్యకర్త డి.వెంకటరమణ సంప్రదించి నేత్ర దానానికి ఒప్పించారు. వెంకటేశ్వరరావు కార్నియాలను కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ సిబ్బంది రవి, రాంకుమార్ సేకరించారు. విషాద సమయంలోనూ కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం వల్ల మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నిండుతాయని సామాజిక కార్యకర్త వెంకటరమణ అన్నారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఎంపీపీ రాయుడు సునీత, టి.ఈశ్వరరావు, టి.లక్ష్మణరావు, అత్తిలి బాబూరావు, వల్లు రాజబాబు పరామర్శించారు.

సబ్ రిజిస్ట్రార్‌ను నియమించాలి

యానాం: ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని యానాంలో సబ్‌రిజిస్ట్రార్‌ను నియమించాలని కోరుతూ సీఎం రంగసామితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కలెక్టర్‌లకు వినతిపత్రం సమర్పించినట్లు విదుతలై చిరుతైగల్ కచ్చి పార్టీ యానాం శాఖ కార్యదర్శి మెల్లం శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతేడాది డిసెంబర్‌లో పదోన్నతిపై అప్పటి సబ్‌రిజిస్ట్రార్ పొలిమూరి శ్రీనివాసరావు మరో శాఖకు బదిలీ అయ్యారని అప్పటి నుంచి సబ్‌రిజిస్ట్రార్ నియామకం జరగలేదన్నారు. అదేవిధంగా సబ్ తాలూకా ఆఫీసులో డిప్యూటీ తహసీల్దార్లకు తమిళం తప్ప తెలుగు భాష రాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

విద్యావైద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- సామాజిక ఆస్పత్రి రెండో అంతస్తు భవనం ప్రారంభం



తాళ్లరేవు సామాజిక ఆస్పత్రి రెండో అంతస్తు భవనానికి సంబంధించి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ

తాళ్లరేవు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు విశేష కృషి చేస్తుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలో రూ.5.50 కోట్ల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల కేంద్రమైన తాళ్లరేవులోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో నాడు-నేడు పనుల్లో భాగంగా రూ.4.4 కోట్ల నాబార్డు నిధులతో చేపట్టిన రెండో అంతస్తు భవనం, ప్రత్యేక వార్డులను ఎమ్మెల్యే పొన్నాడ ప్రారంభించారు. అదేవిధంగా రూ.25 లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో తాళ్లరేవు పంచాయతీ కార్యాలయంపై రెండో అంతస్తు భవనాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాలు అధికంగా గల తాళ్లరేవు మండలంలోని నిరుపేదలకు అత్యాధునికమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అత్యవసర కేసులకు కూడా ఇక్కడే వైద్యం జరగాలని, ఏ ఒక్క కేసు కాకినాడ పంపడానికి వీల్లేదని ఆదేశించారు.

పలు నిర్మాణాలకు శంకుస్థాపనలు

శ్రీమతి నామన వెంకాయమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.15 లక్షల పీఎంశ్రీ నిధులతో చేపట్టనున్న కెమిస్ట్రీ ల్యాబ్, క్రీడా ప్రాంగణం అభివృద్ధి పనులకు, కోరంగి పంచాయతీ చినబొడ్డు వెంకటాయపాలెం జగనన్న కాలనీలో రూ.21 లక్షలతో, గాడిమొగ పంచాయతీ చినవలసల జగనన్న కాలనీలో రూ.22 లక్షలతో, నీలపల్లి జగనన్న కాలనీలో రూ.58 లక్షలతో నిర్మించనున్న తాగునీటి ట్యాంకులకు ఎమ్మెల్యే పొన్నాడ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ రాయుడు సునీత, జెడ్పీటీసీ దొమ్మేటి శామ్యూల్ సాగర్, మాజీ జెడ్పీ చైర్మన్ దున్నా జనార్ధనరావు, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాదా గోవిందకుమార్, రాయుడు గంగాధర్, సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినీదేవి, ఎంపీటీసీ సభ్యులు నందికోళ్ల శ్రీదేవి, రత్నముత్యాలు, ఆస్పత్రి కమిటీ డైరెక్టర్‌లు అద్దంకి లక్ష్మీనారాయణ, బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి, డీసీహెచ్ఎస్ ఎస్.స్వప్న, డీసీఎస్ శిరీష, వైస్ ఎంపీపీ డి.నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ ఉల్లంఘనపై ఎమ్మెల్యే ఆగ్రహం

స్థానిక సామాజిక ఆస్పత్రిలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సంబంధించి ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ ఆదేశించారు. ఆస్పత్రిలో రూ.4.4 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టి కనీసం స్థానిక ప్రజాప్రతినిధులతో కూడిన ఫ్లెక్సీలను ఆస్పత్రి వద్ద పెట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంపీపీ రాయుడు సునీత, జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్ కార్యక్రమాన్ని బహిష్కరించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పొన్నాడ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌లు ఎ.లక్ష్మీనారాయణ, బి.శ్రీనివాసరెడ్డిలను పంపి నచ్చ చెప్పడంతో వారు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వైద్యాధికారి శిరీష, ఏపీఎంఎస్ఐడీసీ ప్రతినిధులతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను గౌరవించుకోవడం కనీస బాధ్యతన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఆశీలు మినహాయించాలి

కమిషనర్ మనోహర్‌కు చాంబర్ వ్యాపారుల వినతి



మున్సిపల్ కమిషనర్ మనోహర్‌ను సత్కరిస్తున్న చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

అమలాపురం టౌన్: మున్సిపాలిటీలో రోడ్ల మార్జిన్ల వెంబడి రోజువారీ వ్యాపారాలు చేసుకునే వ్యాపారులకు ఆశీలు నుంచి మినహాయింపు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్‌కు పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో వ్యాపారులు కమిషనర్ మనోహర్‌ను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. వ్యాపారులు ప్రభుత్వపరంగా అన్ని పన్నులు చెల్లిస్తున్న దృష్ట్యా వారికి ఆశీలు లేకుండా చేయాలని కోరారు. కమిషనర్‌ను కలిసినవారిలో చాంబర్ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి యెండూరి నాగేశ్వరరావు, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు తిక్కిరెడ్డి రాంబాబు, కార్యదర్శి కుప్పాల రామకృష్ణ, కోనసీమ డీజిల్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరనీడి వెంకటేశ్వరరావు, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, నిమ్మకాయల సుబ్బారావు, అరిగెల వెంకన్నబాబు, అధికారి వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

ఓఎన్‌జీసీ ఈడీ రత్నేష్‌తో ఎమ్మెల్యే అశోక్ భేటీ



ఓఎన్‌జీసీ ఈడీ రత్నేష్‌కుమార్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

యానాం: నియోజకవర్గ పరిధిలోని మత్స్యకారులకు చెల్లించాల్సిన ఓఎన్‌జీసీ నష్టపరిహారం సొమ్ము గురించి చర్చించేందుకు ఓఎన్‌జీసీ ఈడీ రత్నేష్‌కుమార్‌తో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పరిహారం సొమ్ము పుదుచ్చేరి ప్రభుత్వ ఖాతాకు జమ చేస్తామని రత్నేష్‌కుమార్ తెలిపారు. అయితే ప్రభుత్వానికి ఇచ్చిన 5,462 మంది లబ్ధిదారుల జాబితాలో ఎటువంటి లోపాలు లేవని, అందరికీ పరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే అశోక్ కోరారు. అయితే అందరికీ ఇచ్చేందుకు సంస్థ ఉన్నతస్థాయి నుంచి అనుమతులు రాలేదని రత్నేష్‌కుమార్ తెలిపారు.

హిమాలయ యోగి స్వస్థత శిబిరం

అమలాపురం రూరల్: హిమాలయ యోగి, అంతర్జాతీయ యోగా మాస్టర్ శ్రీయష్ శేఖర్ రంగాపురంలోని విశ్వ వేద గాయత్రి శక్తి పీఠంలో రోగ నివారణ స్వస్థత శిబిరంలో పాల్గొని ప్రసంగించారు. వివిధ ప్రాంతాల నుంచి రోగులు వచ్చి శ్రీయష్‌ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల యష్ ప్రతినిధి విశ్వనాథరాజు మాట్లాడుతూ పరమ గురువుల అనుగ్రహంతో ఎంతోమందికి స్వస్థత చేకూరిందన్నారు. బుధవారం అమలాపురం గాయత్రి మందిరంలో ఉదయం 11 గంటలకు, గురువారం విద్యుత్‌నగర్‌లోని ఆదిశేష నిలయంలో జరిగే స్వస్థత శిబిరాల్లో శ్రీయష్ పాల్గొంటారన్నారు.

కోలుకుంటున్న తల్లీకుమారులు

యానాం: అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి సోమవారం ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన తల్లీకుమారులు దేగల సునీత, దేగల శ్రీరాజ్, దేగల శ్రీతేజ్‌లు ప్రాణాపాయం నుంచి బయటపడి క్రమంగా కోలుకుంటున్నారని వైద్యులు మంగళవారం తెలిపారు. స్థానిక యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక విభాగంలో ఉంచి వారికి చికిత్సను అందిస్తున్నామన్నారు.

మంత్రి సమక్షంలో చర్చలు సఫలం

ఉప్పలగుప్తం: రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా సమక్షంలో ఎస్.యానం గ్రామస్తులు, ఓఎన్‌జీసీ అధికారుల మధ్య చర్చలు సఫలమయ్యాయి. ఓఎన్‌జీసీ అనుబంధ సంస్థలు వేదాంత, కెయిన్ పరిశ్రమలకు వ్యతిరేకంగా ఎస్.యానం గ్రామస్తులు పలు డిమాండ్లతో ధర్నా చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి విశ్వరూప్ చొరవ తీసుకుని మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఓఎన్‌జీసీ అధికారులతో చర్చలు జరిపారు. ఆ చర్చల్లో అధికారులు సానుకూలంగా స్పందించి కొన్ని డిమాండ్లకు అంగీకరించారు. వాటిలో అమలాపురం ఎర్రవంతెన నుంచి ఎస్.యానం వరకూ రెండు లైన్ల బీటీ రోడ్డు నిర్మాణం, ఏటా అందించే రూ.5 కోట్ల సీఎస్ఆర్ నిధులను రెండేళ్ల పాటు పూర్తిగా ఎస్.యానం అభివృద్ధికి వినియోగించేందుకు ఒప్పుకోవడం, గ్రామంలో ఉన్న మంచి నీటి నిల్వ చెరువు సామర్థ్యం పెంచడం, పంట కాలువలను ఆధునీకరించడంతో పాటు రాబోయే మూడేళ్లలో గ్రామంలో 300 మంది నిరుద్యోగులకు టెక్నికల్, నాన్ టెక్నికల్ ఉద్యోగాలను అందించడానికి ఓఎన్‌జీసీ అధికారులు అంగీకరించారు. దీంతో చర్చలు సఫలమయ్యాయి. కార్యక్రమంలో హెచ్ఆర్ మేనేజర్ మేఘా, సీఎస్ఆర్ మేనేజర్ అయోధ్య ప్రసాద్, ఐఆర్ మేనేజర్ సోమన్‌దేవ్, జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, ఎంపీటీసీ సభ్యుడు పెట్టా అప్పారావు, సతీష్, పాషా, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గురుకులం విద్యార్థుల ఆచూకీ లభ్యం



విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తున్న అల్లవరం పోలీసులు

అల్లవరం: మండలంలోని గోడి బాలుర గురుకులం నుంచి సోమవారం అదృశ్యమైన తొమ్మిదో తరగతి విద్యార్థులు మెల్లం నాగేంద్రబాబు, గుబ్బల టోనీ బాబుల ఆచూకీ లభించింది. విద్యార్థులను సోమవారం రాత్రి కాకినాడ బస్‌స్టేషన్‌లో గుర్తించామని సీఐ వీరబాబు తెలిపారు. ఇద్దరు విద్యార్థులను అల్లవరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి గురుకులం ప్రిన్సిపాల్ సమక్షంలో వారి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. ఇద్దరు విద్యార్థుల ఆచూకీ తెలుసుకుని కేసుని ఛేదించిన సీఐ వీరబాబు, సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీధర్, డీఎస్పీ అభినందించారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ



బండారు సాయినరేష్



బొక్కా నవదీప్

కొత్తపేట: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కొత్తపేట మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటి ఉత్తమ ఫలితాలు సాధించారు. వారిద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయుల తనయులే. వారిలో ఒకరు వాడపాలెం గ్రామానికి చెందిన బండారు సాయినరేష్ 99.95 శాతం మార్కులు సాధించగా మరొక విద్యార్థి బొక్కా నవదీప్ 99.92 శాతం మార్కులు సాధించాడు. వాడపాలెం గ్రామానికి చెందిన బండారు సాయినరేష్, బిళ్లకుర్రు శివారు కొత్తపాలెం గ్రామానికి చెందిన బొక్కా నవదీప్‌లు రాజమహేంద్రవరం తిరుమల కాలేజీలో చదువుతున్నారు.

అలమూరు: స్థానిక ఖండ్రిగేపేటకు చెందిన అద్దరు శ్రీసాయి విద్యాధర్ జేఈఈ మెయిన్స్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 99.1 శాతం మార్కులు సాధించి తమ సత్తా చాటాడు. ప్రస్తుతం ఆ విద్యార్థి విజయవాడలోని శ్రీచైతన్య కళాశాలలో ఎంపీసీ చదువుతున్నాడు. సాయి విద్యాధర్ తండ్రి శ్రీనివాసరావు ఉపాధ్యాయుడు కాగా తల్లి జ్యోతి స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సీఆర్‌పీగా పనిచేస్తున్నారు. జాతీయ స్థాయిలో సరికొత్త ఆవిష్కరణలు ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తానని ర్యాంకర్ శ్రీసాయి విద్యాధర్ తెలిపారు. అత్యధిక శాతం మార్కులు సాధించిన శ్రీసాయి విద్యాధర్‌ను మండల విద్యాశాఖ అధికారులు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.



అద్దరు శ్రీసాయి విద్యాధర్

నేడు నల్ల బ్యాడ్జీలతో నిరసన

ముమ్మిడివరం: రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బుధవారం ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయాలని ముమ్మిడివరం తాలూకా జేఏసీ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ముమ్మిడివరంలో జరిగిన సమావేశంలో ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తాలుకా జేఏసీ చైర్మన్ సుంకర శ్రీహరి, రెడ్డి వీరాస్వామి, పెద్దిరెడ్డి రాము, కృష్ణారావు, జె.సత్యనారాయణ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు 'విప్పర్తి' సాయం



అగ్నిప్రమాద బాధితులను పరామర్శిస్తున్న పార్టీ ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావు

పి.గన్నవరం: పోతవరంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని వైఎస్సార్ సీపీ పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. పి.వెంకాయమ్మ, శ్రీనివాసరావుల తాటాకిల్లు దగ్ధమై రెండు కుటుంబాల వారు నిరాశ్రయులైన విషయం విదితమే. బాధిత కుటుంబాలకు మంగళవారం విప్పర్తి ఆర్థిక సాయం, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సక్కా వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు వడలి కొండయ్య, కొంబత్తుల ఏసుబాబు, ఎంపీటీసీ సభ్యుడు పులపర్తి రాజారావు, నాయకులు అడ్డగళ్ల వెంకట సాయిరామ్, సబ్బితి చినబాబు, మోకా సత్యనారాయణ, గుత్తుల దాసు, మట్టపర్తి పండు, ఆచంట వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు మేలు



విలసవిల్లిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సంపదరావు, సర్పంచ్ ఊర్మిళాదేవి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యులు శ్రీహరిరామ్‌గోపాల్

ఉప్పలగుప్తం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. మండలంలోని విలసవిల్లిలో సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. శిబిరానికి జెడ్పీటీసీ సంపదరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిబిరంలో 240 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, ఉంగరాల నాగేశ్వరరావు, ముత్యాల వెంకటనారాయణ, కార్యదర్శి దాసరి కృష్ణాజీ, వైద్యులు లక్ష్మీప్రసన్న, విష్ణుప్రియ, చంద్రశేఖర్, షేక్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: మండలంలోని తాండవపల్లి ఎంపీపీ పాఠశాలలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యులు పందిరి శ్రీహరిరామ్ గోపాల్ ప్రారంభించారు. ఆర్థోపెడిక్, గైనిక్, జనరల్ విభాగాల వైద్యులు సుమారు 306 మంది రోగులకు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ భారతలక్ష్మి, ఎంపీడీఓ జె.వెంకటేశ్వరరావు, సర్పంచులు గంగుమళ్ల ఏసుబాబు, రేలంగి దుర్గారావు, డాక్టర్ బి.వెంకటేష్, ఎ.కామేశ్వరరావు పాల్గొన్నారు.

మధ్యంతర బడ్జెట్ ఆమోదానికి సమావేశం

యానాం: పుదుచ్చేరి మధ్యంతర బడ్జెట్ ఆమోదానికి త్వరలో అసెంబ్లీ సమావేశం జరగనుందని అధికారులు మంగళవారం తెలిపారు. గతంలో మార్చి నెలాఖరుకి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేవారు. అయితే గత పదేళ్లుగా మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. ఎన్ఆర్ కాంగ్రెస్, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో రూ.11,600 కోట్లతో 2023–24 బడ్జెట్‌ను గతేడాది మాత్రమే ప్రవేశపెట్టారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇప్పటికే చాలా రాష్ట్రాలు తమ బడ్జెట్‌ను ఆమోదించుకున్నాయి. అయితే పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతం కావడంతో డ్రాఫ్ట్ బడ్జెట్ అనుమతికి కేంద్ర ఆర్థిక శాఖ, అక్కడ నుంచి కేంద్ర హోంశాఖకు పంపాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ ఆలస్యమవుతుండటంతో కొన్ని నెలల ఖర్చులకు గాను మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి నిర్ణయం తీసుకున్నారు.

కొప్పనాతి కృష్ణమ్మ వారసులకు ప్రాధాన్యం కల్పించాలి



సమావేశంలో కృష్ణమ్మ గజమాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

అమలాపురం రూరల్: అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వ్యవస్థాపకులు కొప్పనాతి కృష్ణమ్మ కుటుంబసభ్యులకు అంతర్వేదిలో జరిగే ఉత్సవాల్లో తగిన ప్రాధాన్యం కల్పించాలని వారి వారసులు, అమలాపురం తాలూకా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘ అధ్యక్షుడు కొల్లు బాబ్జి అధ్యక్షతన స్థానిక అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘ భవనంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొపనాతి కృష్ణమ్మ కుటుంబ వారసుడు కొపనాతి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులకు అంతర్వేది దేవస్థానంలో తగిన ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కల్యాణ మహోత్సవాల్లో తమకు ప్రత్యేక స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కృష్ణమ్మ గజమాల కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో న్యాయవాది కొల్లు త్రినాథవర్మ, కొప్పనాతి వెంకటరాజు, కోలా తాతారావు, ధర్మాడి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మాస దీక్ష సూర్యారాధన

అమలాపురం రూరల్: మండలంలోని ఇందుపల్లిలో నెల రోజుల పాటు నిర్వహించనున్న మాస దీక్ష సూర్యారాధన వైభవంగా జరుగుతుంది. సౌర యాగంలో పాల్గొనేందుకు కోనసీమ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. మాఘ మాసంలో ఆరోగ్య కారకుడైన సూర్యుడిని ఆరాధిస్తే శరీరంలో ఉన్న రుగ్మతలు తగ్గి ఆరోగ్యం సిద్ధిస్తుందని సూర్యారాధన నిర్వాహకులు గొర్తి గోపాలకృష్ణ అన్నారు. రోజూ సాయంత్రం వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న సంగీత విద్వాంసులు కచేరీలు నిర్వహిస్తున్నారు.

అనధికార ఆక్వా సాగుపై చర్యలు

కోర్టు ఉత్తర్వులతో కదిలిన యంత్రాంగం



సన్నవిల్లిలో అనధికార ఆక్వా చెరువులను పరిశీలిస్తున్న జేడీ శ్రీనివాసరావు తదితరులు

ఉప్పలగుప్తం: మండలంలోని సన్నవిల్లిలో 89 ఎకరాల్లో అనధికారంగా సాగిస్తున్న రొయ్యలు సాగు కారణంగా తమకు నష్టం చేకూరుతుందని గ్రామానికి చెందిన చిక్కం నాగ వెంకట శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన కోర్టు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించింది. కలెక్టర్ ఆదేశాలతో జిల్లా మత్స్యశాఖాధికారి ఎస్.శ్రీనివాస్ సన్నవిల్లిలో అనధికారకంగా సాగు చేస్తున్న ప్రాంతాన్ని ఎఫ్‌డీవో బి.హేమానంద్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హేమానంద్ మాట్లాడుతూ ఇప్పటికే అనధికారికంగా సాగు చేస్తున్న రైతులకు నోటీసులు జారీ చేశామన్నారు. దాదాపుగా రైతులంతా సాగు నిలిపేశారని, మరి కొంతమంది కాస్త సమయం కోరారని చెప్పారు. కోర్టు నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా సాగు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఆర్వో పి.బాలాజీ. మత్స్యశాఖ సహాయకురాలు ఎ.నీలిమ తదితరులు పాల్గొన్నారు.

చైతన్య సమితి నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గంతో అధ్యక్షుడు ప్రసాదరావు

మలికిపురం: విశ్వేశ్వరాయపురం అంబేడ్కర్ భవనంలో రాజోలు నియోజకవర్గ పరిరక్షణ చైతన్య సమితి అధ్యక్షుడు గెడ్డం బాలరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమితి నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా చింతా సత్య, అధ్యక్షుడిగా నల్లి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శిగా మంద సత్యనారాయణ, కోశాధికారిగా పోతుల శేఖర్, ఉపాధ్యక్షులుగా విప్పర్తి సాయిబాబా, కుడుపూడి శివమణి, చుట్టుగుల్ల నరసింహారావు, కార్యదర్శులుగా, చెవ్వాకుల వెంకట్, జనిపల్లి సత్యానందం , రాపాక రత్నంరాజు, లీగల్ అడ్వైజర్, గెడ్డం బాలరాజ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా ముత్యాల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా రాపాక కిరణ్, బూసి జాన్ మోసే, బడుగు సాయిబాబా, రుద్రరాజు వెంకట నరసింహరాజు, పమ్మి రత్నంరాజు, పెదపాటి శ్యాం ప్రసాద్, కొల్లాబత్తుల భాస్కర్, వట్టూరి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

రావులపాలెం: రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులు, చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని విశాఖపట్నం సీనియర్ అడ్వకేట్ వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల హక్కులపై, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు విశాఖపట్నానికి చెందిన సీనియర్ అడ్వకేట్ ఎ..వెంకటలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశంలో వినియోగదారుని చట్టాలు చక్కగా పనిచేస్తున్నాయన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో ఉన్న హక్కులపై వినియోగదారులకు భంగం కలిగినప్పుడు ఈ చట్టాల ద్వారా న్యాయాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వినియోగదారుల హక్కుల కౌన్సిల్ విశాఖపట్నం జిల్లా సభ్యులు ప్రసాద్ రాజు, భరద్వాజ, మౌళి, నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ మూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్ష కేంద్రం పరిశీలన



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాజేశ్వరరావు

మలికిపురం: మండలంలోని ఏఎఫ్‌డీటీ ఎయిడెడ్ విద్యా సంస్థల ఆవరణను మంగళవారం డీఎల్డీఓ ఎస్.రాజేశ్వరరావు పరిశీలించారు. ఈ నెల 25న గ్రూప్–2 పరీక్షలను నిర్వహించేందుకు పరిశీలన చేశారు. సుమారు 700 మంది దరఖాస్తుదారులు ఇక్కడ పరీక్ష రాసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. ఎంపీడీఓ ముత్యం వీరాస్వామినాయుడు, ఏఓ ఎస్.రాకేశ్ ఆయన వెంట ఉన్నారు.